వైభవంగా బుజిలీ మహంకాళి ఆలయ వార్షికోత్సవం



విద్యారణ్య భారతీ మహాస్వామి పాదాలను కడుగుతున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని మహంకాళేశ్వర సమేత బుజిలీ మహంకాళి ఆలయంలో సాంగ సపరివార సమేత మహంకాళేశ్వర, బుజిలీ మహంకాళి అమ్మవారి జీర్ణోద్ధరణ పూర్వక ప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ప్రథమ వార్షికోత్సవాన్ని జగద్గురువులు ఆదిశంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధీశ్వరులు విద్యారణ్య భారతీ మహాస్వామి ప్రత్యేక్ష పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజల్లో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌర్యాలు కలగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు చేరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

సిద్దులగుట్ట రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలి



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బండిగోపాల్ యాదవ్

శంషాబాద్: సిద్దులగుట్ట రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని శంషాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ బండిగోపాల్ యాదవ్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తన 14వ వార్డు పరిధిలో రాళ్లగూడ నుంచి సిద్దులగుట్ట వరకు ఉన్న రోడ్డు చాలా చోట్ల గోతులమయంగా మారిందన్నారు. మరో నెల రోజుల్లో రానున్న సిద్దుల గుట్ట జాతరకు వేలాది మంది భక్తులు తరలి వస్తారన్నారు. ఈ సందర్భంగా రోడ్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

శంషాబాద్: శంషాబాద్ (రాజేంద్రనగర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హిమబిందు ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ పొలిటికల్ సైన్స్, గణితం, బోటనీ, జువాలజీ, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాల్లో ఒక్కో పోస్టు, కామర్స్ విభాగంలో రెండు లెక్చరర్ పోస్టులున్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ, బీఈడీ 55 శాతం మార్కులతో, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పీహెచ్‌డీ, బోధనానుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఔత్సాహిక అభ్యర్థులు జులై 2వ తేదీ లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపిన వారిపై కేసులు

శంషాబాద్: శంషాబాద్, షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గత నెల రోజులుగా రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపిన 73 మందిపై కేసులు నమోదు చేసినట్లు శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ పి.నాగభూషణం తెలిపారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం ద్వారా ట్రాఫిక్ ప్రమాదాలు పెరుగుతున్నాయని ట్రాఫిక్ ఏసీపీ పి.నాగభూషణం పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. నిబంధనలు పాటించకుంటే జరిమానాతో పాటు వాహనదారులకు 3 నెలల జైలు శిక్ష కూడా పడుతుందన్నారు.

మణికొండలో మరో మూడు రోజులు ఎగ్జిబిషన్



హ్యాండ్ బ్యాగులు, పర్సులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

మణికొండ: దేశ వ్యాప్తంగా చేతివృత్తుల వారు తయారు చేసిన బట్టలు, గృహోపకరణ వస్తువుల ఎగ్జిబిషన్ మణికొండ పైప్‌లైన్ రోడ్డులోని సుందర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో మరో మూడు రోజులు మాత్రమే కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైన ర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ లెనిన్, కలంకారి, బెంగాల్ కాటన్ చీరలతో పాటు డ్రెస్ మెటీరియల్, డిజైనర్ బ్లౌస్‌లు, ఖాదీ మెటీరియల్, వన్ గ్రాం గోల్డ్ జువెల్లరీ, జైపూర్ బెడ్‌షీట్, కొండపల్లి బొమ్మలు, పర్సులు, హ్యాండ్ బ్యాగ్‌లు, గృహోపకరణ వస్తువులను అమ్మకాలు జరుపుతున్నారు. అనేక రాష్ట్రాల్లో చేతి వృత్తి కళాకారులు తయారు చేసిన వస్తువులన్నీ ఒకే చోట మంచి నాణ్యతతో లభిస్తుండటంతో కొనుగోలు దారులు ఆదరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి ఎగ్జిబిషన్‌లలో కొనుగోలు చేసి దేశవ్యాప్తంగా ఉన్న చేతి వృత్తుల వారికి మేలు చేయాలని వారు కోరారు. మరో మూడు రోజులు మాత్రమే ప్రదర్శన, కొనుగోలు ఉంటుందని, మణికొండ వాసులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సీబీఐటీలో ఎంఎస్ హెచ్‌ఆర్‌ఏ ఒప్పందం



మణికొండ: గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాలలో ఇన్నోవేటీవ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్ అంతర్జాతీయ కాన్ఫరెన్స్–2024ను నిర్వహించే క్రమంలో శుక్రవారం ఎంఎస్ హెచ్‌ఏఆర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీవీ నరసింహులు, ఎంఎస్ హెచ్‌ఏఆర్ సంస్థ ప్రతినిధి టి. రాజసంతోష్‌కుమార్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో ప్రెజెంట్ చేసిన పేపర్స్‌ను బెంమ్ సైన్స్ సిరీస్‌లో ప్రచురిస్తామన్నారు. ఎంపిక చేసిన పేపర్లు వెబ్ ఆఫ్ సైన్స్, స్కోపస్‌లో ఇండెక్స్ చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడీ డి.రామన్, ఇరు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలి



అత్తాపూర్: మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని సులేమాన్‌నగర్ కార్పొరేటర్ మహమ్మద్ నవాజుద్దీన్ అన్నారు. స్థానిక సమస్యలపై వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు అవసరాలకు అనుగుణంగా తాగునీరు రావడం లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల అవసరాల మేరకు నూతనంగా పైప్‌లైన్ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. వార్డు సభ్యులు మహమ్మద్ తాహిర్, మహమ్మద్ మోసిన్, శ్రీలక్ష్మి, రామచందర్ పాల్గొన్నారు.

కోడలి హత్య కేసులో అత్తా, మామల రిమాండ్

అత్తాపూర్: అజ్మీరాబేగం హత్య కేసులో ప్రధాన సూత్రదారులైన అత్త ఫర్జానా బేగం (55), మామ మహమ్మద్ నూరుద్దీన్(62)ను అత్తాపూర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వెంకట రామిరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. హసన్‌నగర్‌కు చెందిన ఫర్జానాబేగం ఆమె భర్త మహమ్మద్ నూరుద్దీన్ పెద్ద కుమారుడు మహమ్మద్ అబ్బాస్ తన కోడలు అజ్మీరాబేగం(28)ను వేధిస్తూ ఉండడంతో ఆమె కొంతకాలం తన పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంది. తర్వాత ఆమె మహిళా మండలిలో ఫిర్యాదు చేయగా పెద్ద మనుషుల మధ్య పంచాయితీ చేయగా మంచిగా చూసుకుంటానని అబ్బాస్, ఆయన తల్లిదండ్రులు చెప్పగా అజ్మీరాబేగం తన పిల్లతో సహా ఆమె అత్తగారింటికి వచ్చింది. తర్వాత కూడా వారి నుంచి వేధింపులు కొనసాగాయి. అదే క్రమంలో బక్రీద్ సందర్భంగా ఆమె పిల్లలను తీసుకుని మళ్లీ పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంది. తన భర్త బతిమాలడంతో ఆమె ఈనెల 26న మధ్యాహ్నం తిరిగి పిల్లలతో ఇంటికి వచ్చింది. అయితే 27న అబ్బాస్ ఆటో తీసుకుని బయటికి వెళ్లగా, అజ్మీరా బేగం తన పిల్లలను స్కూల్‌కి పంపి, ఇంట్లో పనిచేసుకుంటుండగా ఆమె అత్త ఫర్జానాబేగం ఛాయ్ పెట్టమని అని అడిగింది. ఆమె పెట్టలేదనే కోపంతో ఫర్జానా బేగం ఆమెతో గొడవపడి తన భర్త నూరుద్దీన్‌తో కలిసి చున్నీతో ఆమె గొంతును నులిమి చంపారని తెలిపారు. మృతురాలి అమ్మ కొండాపురం, చోటీ బీ ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు శుక్రవారం సాయంత్రం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మురుగు.. పరుగు



శిశు మందిర్ పాఠశాల వెనుకాల ఇళ్ల మధ్య పారుతున్న మురుగు



గౌలిపురా మిత్ర క్లబ్ సమీపంలో..

- గౌలిపురాలోని పలు ప్రాంతాల్లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురుగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సర్దార్ పటేల్‌నగర్, అంబికానగర్, హనుమాన్‌నగర్, గౌలిపురా మిత్రా క్లబ్ ప్లే గ్రౌండ్, సరస్వతీ శిశు మందిర్ పాఠశాల, బుజ్జాల బావి తదితర ప్రాంతాల్లో గత 20 రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతూ స్థానిక ప్రాంతాలు పూర్తిగా అపరిశుభ్రంగా మారి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో స్థానిక ప్రాంతాల ప్రజలతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. బుజ్జాల బావి సమీపంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉండటంతో ఈ దారిలో నడవలేని పరిస్థితి నెలకొంది. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను డ్రైనేజీ మురుగునీటిలో నుంచి తీసుకెళ్లాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను స్వీకరిస్తున్న సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించకుండానే మీ సమస్యను పరిష్కరించడం జరిగిదంటూ మెసేజ్‌లను పంపిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

సమస్యను పరిష్కరించాలి..



బుజ్జాల బావి సమీపంలో డ్రైనేజీలు 20 రోజులుగా పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాధుడే కరుయ్యారు. గతంలో రెండు, మూడు సార్లు డ్రైనేజీకి తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టారు. దీంతో మళ్లీ రెండు రోజులకే తిరిగి యధావిధిగా డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ ప్రాంతంలో శాంతినికేతన్, శ్రీనివాస, జ్ఞాన భారతి, కృష్ణవేణి పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాకపోకలు సాగించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలి.

– ప్రకాశ్, బుజ్జాల బావి, గౌలిపురా

పార్కులను అభివృద్ధి చేయాలి



నార్సింగిలోని ట్రీ పార్కును పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

మణికొండ: కాంక్రీంట్ జంగిల్‌లుగా మారుతున్న మున్సిపాలిటీలలో పార్కులను అభివృద్ధి చేయాలి నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ టి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ కె.లక్ష్మీప్రవళిక కిరణ్‌తో కలిసి ట్రీ పార్కు, అరుణోదయ కాలనీ పార్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మున్సిపాలిటీ పరిధిలో మిగిలి ఉన్న పార్కు స్థలాలను గుర్తించి వాటిని రాబోయే రోజుల్లో నందన వనాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. పార్కులను ఎప్పటికపుడు తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం




డీసీపీని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

శంషాబాద్ రూరల్: శంషాబాద్ జోన్ డీసీపీ రాజేశ్‌ను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామాల్లో యువత మత్తు పదార్థాలకు అలవాటై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గంజాయి విక్రయాలను అరికట్టాలని కోరారు. అనంతరం డీసీపీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి మహేందర్, చంద్రశేఖర్, నవీన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్లూక్రాస్ సొసైటీకి వీధి కుక్కల అప్పగింత

బండ్లగూడ: వీధి కుక్కలు బస్తీలు, కాలనీల్లో స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని వీధి కుక్కలను బ్లూక్రాస్ సొసైటీకి అప్పగించామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. 22వ డివిజన్‌లోని డీడీ కాలనీ, ఆదర్శనగర్, వినాయక్‌నగనర్, గాయత్రీనగర్ కాలనీలలో కుక్కల బెడద అధికంగా ఉందన్నారు. రోజురోజుకూ వీటి సంఖ్య పెరుగుతుండడంతో గుంపులుగా తిరుగుతూ ఒంటరిగా వచ్చే మహిళలు, చిన్నారులపై దాడులు చేస్తున్నాయన్నారు. ఈ విషయమై బ్లూ క్రాస్ సొసైటీ వారికి సమాచారం అందించడంతో వారు శుక్రవారం వీధి కుక్కలను పట్టుకొని తరలించారని తెలిపారు.



డీడీ కాలనీలో వీధికుక్కలను పట్టుకుంటున్న బ్లూ క్రాస్ సిబ్బంది

మహిళా సమాఖ్య ప్రతినిధులతో జీహెచ్‌ఎంసీ అధికారుల సమావేశం



రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మహిళా సమాఖ్య ప్రతినిధులతో శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ అధికారులు సమావేశం నిర్వహించారు. సర్కిల్ జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు అధికారి రాధారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉప కమిషనర్ రవి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళా మండలి ప్రతినిధులు కేవలం తమ గ్రూపులోని సభ్యులకు లోన్లు ఇప్పించడం..వాటిని తిరిగి చెల్లించడం ఒక్కటే విధి కాదన్నారు. తమ ప్రాంతంలో చెత్త సేకరణ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ దారునికి ప్రతి ఇంటి నుంచి చెత్తను అందించేలా ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు సత్కారం



సత్యనారాయణను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయుడు కె.సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 30 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, ఉత్తమ క్రీడాకారులుగా సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుగుణ, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీరాఘవరెడ్డి, సోమేశ్వర్ రావు, ఇతర జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన ఓపెన్ టెక్స్ సంస్థ ప్రతినిధులు

మణికొండ: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఓపెన్ టెక్స్ సంస్థ వారు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ సంగీత మాట్లాడుతూ..ఆర్థికంగా వెనకబడిన కుటుంబాల పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, వారికి మనమంతా అండగా ఉండి సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మాంగ్యానాయక్, యూత్ ఫర్ సేవా ఎన్‌జీఓ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

యూజీడీ పనుల పరిశీలన



డ్రైనేజీ శుభ్రం చేసే పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్‌లో జెట్టింగ్ మిషిన్‌తో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది డ్రైనేజీల్లోకి ఎట్టి పరిస్థితుల్లో దిగి పనులు చేయొద్దన్నారు. మిషన్‌ల ద్వారా డ్రైనేజీలను శుభ్రం చేయాలన్నారు. సమస్య ఉన్న 5–6 డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ తెరిచి అందులో ఉన్న మట్టిని తొలగించడం జరుగుతుందన్నారు. మట్టి పేరుకుపోవడంతో డ్రైనేజీ నీటి ఫ్లో ఆగిపోతుందన్నారు. దీనిని ఎప్పటికప్పుడు తొలగించి డ్రైనేజీలు పొంగిపొర్లకుండా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ రవినాయక్, యూజీడీ ఇన్‌చార్జి జవాన్ సావిత్రి, చంద్రయ్య పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



సంగీత

అత్తాపూర్: యువతి అదృశ్యమైన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటరాంరెడ్డి వివరాల ప్రకారం..అత్తాపూర్‌కు చెందిన సంగీత అలియాస్ బిందు(21). జనప్రియ యుటోప్రియాలో మూడేళ్లుగా హౌస్ కీపింగ్ పనులు చేస్తుంది. ఈనెల 23న రాత్రి 9:30 గంటలకు ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద ఎంతవెతికినా ఆచూకి లభించలేదు. దీంతో అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహం

మణికొండ: మణికొండ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం భార్గవ రామచంద్ర వర్మ 10/10, భార్గవి 9.8 జీపీఏలను సాధించారు. ప్రతి సంవత్సరం అలాంటి ఉత్తమ ప్రతిభ చూపి అధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి వారి ఉన్నత చదువులకు ఆర్థిక సాయం చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక్కో విద్యార్థికి రూ.50 వేల చొప్పున చెక్కులను అందజేశారు. రాబోయే రోజుల్లోనూ ఉత్తమ మార్కులు తెచ్చుకునే విద్యార్థులను ఇలాగే ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు కుమార్, దిలిప్ కక్కడ్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ బదిలీ

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు బదిలీ అయ్యారు. ఆయనను సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌కు సైబరాబాద్ కమిషనర్ బదిలీ చేశారు. ఆయన స్థానంలో సైబరాబాద్ ఎలక్షన్ సెల్ స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్ కె.క్యాస్ట్రోను నియమించారు. ఈ ఉత్తర్వులను సైబరాబాద్ కమిషనర్ గురువారం రాత్రి విడుదల చేశారు. శనివారం ఇన్‌స్పెక్టర్‌గా క్యాస్ట్రో బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

IN THE COURT OF THE HON'BLE PRL, DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT :: AT L.B.NAGAR

O.S.NO.359 of 2024

Between:

Smt. Yeditha Lakshmi Kantham W/o Late Pelluri Venkata Lakshmi Narasimha Rao, aged about 72 years, Occu: Retd. Govt Employee, R/o H.No.11-8-143, Road No.3, Vikas Nagar, Near HUDA Complex, Saroornagar, Ranga Reddy District, Telangana- 500035.

....Plaintiff

And

1.The Tahsildar, Mandal Revenue Office, Saroornagar Mandal, Saroor nagar, Ranga Reddy District, Telangana.

2.The Tahsildar, Mandal Revenue Office, Hayathnagar Mandal, Hayath nagar, Ranga Reddy District, Telangana.

3.The Tahsildar, Mandal Revenue Office, Gandipet Mandal, Gandipet, Ranga Reddy District, Telangana.

4.The Tahsildar, Mandal Revenue Office, Yadlapadu Mandal, Yadlapadu, Palnadu District, Andhra Pradesh.

5.All Concerned ...Defendants

To

All Concerned

NOTICE

Take notice that the Plaintiff has filed the above suit for Declaration to Declare her as the Legal Heir of **Late Pelluri Venkata Lakshmi Narasimha Rao,** S/o Late Pelluri Singa Raju and Successor of the Suit Schedule Properties mentioned below i.e Schedule "A" to "F". The Hon'ble Court was pleased to order for publication of this Notice in the above Suit and the matter is posted to 09-08-2024 at 10.30 A.M., if any person/persons have any objection or claim, may appear before this Hon'ble Court on 09-08-2024 at 10.30 A.M., either in person or through Counsel/Advocate otherwise the matter will be adjudicated and decided in your absence due process of Law.

"A" SCHEDULE PROPERTY

All that the property bearing H.No.11-8-143, Plot No.31, admeasuring 150 Sq. Yds., equivalent to 125.4 Sq.Mtrs. And Plot No.32, admeasuring 150 Sq. Yds., equivalent to 125.4 Sq. Mtrs., total admeasuring 300 Sq.Yds., equivalent to 250.8 in Survey No.18, Situated at Road No.3, Vikas Nagar, Near HUDA Complex, Saroornagar, Ranga Reddy District, Telangana State, bounded by :- North: 30' Wide Road, South: Plot Nos.24 & 25, East: Plot No.30, West: Plot No.33.

"B" SCHEDULE PROPERTY

All that the property bearing Plot No.30, admeasuring 150 Sq.Yds., equivalent to 125.4 Sq.Mtrs., in Survey No.18, Situated at Saroornagar Village and Mandal, Ranga Reddy District, Telangana State, bounded by:- North: 30' Wide Road, South: Plot No.23, East: Plot No.29, West: Plot No.31.

"C" SCHEDULE PROPERTY

All that the property bearing Plot No.29, admeasuring 150 Sq.Yds., equivalent to 125.4 Sq.Mtrs., in Survey No.18, Situated at Saroornagar Village and Mandal, Ranga Reddy District, Telangana State, bounded by:- North: Plot No. 30' Wide Road, South: Plot No.22, East: Plot No.28, West: Plot No.30.

"D" SCHEDULE PROPERTY

All that the property bearing Plot No.178, admeasuring 267 Sq.Yds., equivalent to 223.24 Sq.Mtrs., in Survey Nos.79 and 86 to 89, Situated at Bagh Hayathnagar, Hayathnagar Gram panchayath, Hayath nagar Taluk (Presently Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana State, bounded by:- North: Plot No. 177, South: Road, East: 25' Wide Road, West: Plot No.191.

"E" SCHEDULE PROPERTY

All that the property bearing Flat/Unit bearing No.1204, in 12th Floor, Block No.9, Designated Flat No. M-9-1204, built up area, 996 Sq.Feet, Proportionate undevided share of land admeasuring 29.37 Sq.Yds. or equivalent to 24.55 Sq.Mtrs. (out of total admeasuring Ac.67-16 Gts.), Situated at Manikonda Jagir Village, Rajendranagar Mandal (Presently Gandipet Mandal), Ranga Reddy District, Telangana State, bounded by:- North: Lift/Open to Sky, South: Open to Sky, East: Corridor, West: Open to Sky

"F" SCHEDULE PROPERTY

All that the property bearing H.No.1-44, admeasuring 726 Sq.Yds. Survey No.312/A, Situated at Jaladi Village, Jaggapuram Gram Panchayath, Yadlapadu Mandal, Narasaraopet District (Presently Palnadu District), Andhra Pradesh, bounded by:- North: Jetti Narasaiah and others Land, South: Road, East: Road, West: Land of Jagarlamudi Adeyya

Hence this Notice

(BY ORDER OF THE COURT)
A.SURENDER RAJ,
A.PRATAP REDDY,
S.JAYASUDHA DEVI,
Advocates,
D.No.11-13-1325, Road No.4A, Margadarshi Colony,S.R.K.Puram, Saroornagar, Hyderabad - 500 102
Mobile No:9010818890